కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
మంగళవారం 28, నవంబర్ 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ



# మాటిస్తున్నా..

## ఎంవీపాలెంను మండలం చేసే బాధ్యత నాది

- మీరున్నంత వరకూ నా గెలుపు ఆగదు..
- పాలేరు బిడ్డగా ప్రజలకు సేవ చేస్తూనే ఉంటా..
- రూరల్ మండల పర్యటనలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ
- రూరల్ మండలంలో కందాళకు ఘనస్వాగతం, గజమాలతో సత్కారం

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ ప్రతినిధి

**మాటిస్తున్నా.. మీరు కోరుకున్నట్టే** ఎంవీ పాలెంను మండల కేంద్రంగా చేసే బాధ్యత నాది.. అంతేకాదు..మీకు అవసరమైన ప్రధాన సమస్యలను పరిష్కరించడంలో ప్రాధాన్యతనిస్తా.. పాలేరు నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగుతూ ఉంటాయి.. ఎవరు ఏ ఆపదలో ఉన్నా వారికి అండగా నిలుస్తాను..మీ ప్రేమ, ఆప్యాయతలున్నంత వరకూ నా గెలుపును ఏ శక్తీ ఆపలేదు.. ఇది వాస్తవం, పాలేరు ప్రజలకు సేవకునిగా పనిచేస్తూనే ఉంటాను.. అని పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి మాటిచ్చారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కందాళ ఈ సందర్భంగా మిగతా 2లో..





# సత్తుపల్లిలో సండ్ర ప్రభంజనం..

## గులాబీ రంగు పులుముకున్న సత్తుపల్లి

- బీఆర్ఎస్ గెలుపు ఖాయమని బీఆర్ఎస్ నేతలు రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ధీమా...
- ఆత్మగౌరవం చంపుకోలేక కాంగ్రెస్ పార్టీని వీడిన..
- మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్

సత్తుపల్లి, కెరటం న్యూస్ ప్రతినిధి

సత్తుపల్లి పట్టణం గులాబీ మయమైందని దీనితో బీఆర్ఎస్ గెలుపు ఖాయం అయిందని మెజార్టీ కోసమే మా ప్రయత్నం అని రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధి రెడ్డి అన్నారు, సోమవారం సత్తుపల్లి పట్టణం పరిధిలోని లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ నుంచి స్థానిక రింగ్ సెంటర్ వరకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గెలుపును ఆకాంక్షిస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు, సత్తుపల్లి రింగ్ సెంటర్లో రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథరెడ్డి మాట్లాడుతూ,గత 15 ఏళ్లగా సత్తుపల్లి అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రంలో అగ్రగామిగా నిలిచిందని సత్తుపల్లి అభివృద్ధికి భాగస్వామిగా అవుతూ ఈ ప్రాంత మిగతా 2లో..



# ఐదున్నర దశాబ్దాల నమ్మకం ఏరిస్ ఆగ్రో లిమిటెడ్..



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

**ఏరిస్ ఆగ్రో లిమిటెడ్** కంపెనీ స్థాపించి సరిగ్గా ఐదున్నర దశాబ్దాలు అయిన సందర్భంగా సోమవారం ఖమ్మంలోని అన్నం సేవా ఫౌండేషన్‌లో మానాసిక, శారీరక వికలాంగులకు ఏరిస్ కంపెనీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దిగ్గజ సంస్థ ఏరిస్ కంపెనీ బాధ్యులు ఎన్ బాబూరావు పాల్గొని మాట్లాడారు. ఈ మిగతా 2లో..

# మాటిస్తున్నా..





(మొదటిపేజీ తరువాయి..)

ఎంపీపాలెం గ్రామంలో కార్యకర్తలతో మాట్లాడుతూ.. ప్రజల కోరికను నెరవేరుస్తానని అన్నారు. పాలేరు నియోజక వర్గంలో తన హయాంలోనే పాలేరు నియోజకవర్గ అభివృద్ధి జరిగిందన్నారు. రాబోవు కాలంలో మరింతగా అభివృద్ధి చేసుకుందామన్నారు. పాలేరులో జరిగిన అభివృద్ధే ఎన్నికల్లో గెలిపిస్తుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేంద ర్రెడ్డి అన్నారు. పాలేరు బిడ్డగా తనకు నియోజకవర్గ సమస్య లపై స్థానికుడిగా తనకు పూర్తి అవగాహన ఉందన్నారు. పాలేరు ఎమ్మెల్యేగా లభించిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజలకు అవకాశం ఉన్నంత వరకూ సేవ చేశానన్నారు.

**ప్రత్యర్థుల ఆటలు పాలేరులో సాగవు...**

పాలేరు నియోజకవర్గంలో ప్రత్యర్థుల ఆటలు సాగవని కందాళ అన్నారు. పాలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు ఎదురులేదని, ఎన్నికల్లో గెలుపు తనదేనన్నారు. స్థానికేత రులు కొందరు ప్రజల్లో గందరగోళం సృష్టిస్తూ గప్పాలు కొడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ అండదండలతో పాలేరు నియోజకవర్గానికి జేఎన్టీయూ, నర్సింగ్ కళాశాలల ను తీసుకొచ్చానన్నారు. రాబోవు కాలంలో మరిన్న పథకాలు, ప్రాజెక్టులు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. నేను మీ వాడిని మీ సంక్షేమమే నాకు ధ్యేయం.. ఎన్ని అవరోధాలు ఎదురైనా మీకు సేవకునిగానే ఉంటానని కందాళ హామీ ఇచ్చారు. కొందరు కుయుక్తులతో కుట్రలకు పాల్పడుతున్నారనీ, ఎవరెన్ని పన్నాగాలు పన్నినా పాలేరు ప్రజలు తనతోనే, బీఆర్ఎస్‌తోనే ఉన్నారని కందాళ అన్నారు. పాలేరుకు నిజమైన సేవకుడిని నేనే అని కందాళ వందలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తల హర్ష ధ్వానాల మధ్య ప్రకటించారు. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గంలో కందాళకు ప్రజలు పెద్దఎత్తున ఎదురేగి స్వాగతం పలికారు. గజమాలతో ఘనంగా సత్కరించారు.

# పాలేరు ప్రజలే నా బలం, బలగం

- మళ్లీ కేసీఆరే సీఎం..
- కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి..
- సబ్బండ వర్గాల సంక్షేమం బీఆర్ఎస్‌తోనే..
- రూరల్ మండల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ



ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ ప్రతినిధి

పాలేరు ప్రజలే నా బలం.. బలగం.. వారికి సేవ చేయడం నా అదృష్టం..ఎవరెన్ని మాట లు చెప్పినా..మళ్లీ కేసీఆరే సీఎం, తెలంగాణ సమాజం అంతా బీఆర్ఎస్ వైపే ఉన్నారు.. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలను మభ్యపెట్టేందుకే కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కీములంటూ ఊదరగొడుతోందని పాలేరు ఎమ్మెల్యే, బీఆర్ ఎస్ నియోజకవర్గ అభ్యర్థి కందాళ ఉపేంద ర్రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని ఉచిత వాగ్దానాలు చేసినా తెలంగాణలో సాగవని అన్నారు. సోమవారం సాయంత్రం ఖమ్మం రూరల్ మండలంలోని కాచిరాజు గూడెం, ఆరెకోడు తదితర గ్రామాల్లో కందాళ పర్యటించి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్ని హామీలిచ్చినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని స్పష్టం చేశారు. పాలేరు నియోజకవర్గం లో నిత్యం ప్రజల కోసం పనిచేస్తూ వారిలో ఒకరిగా ఉంటున్న తనకు నియోజకవర్గ ప్రజలే బలమూ, బలగమన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే అబ్బండ వర్గాలకు సంక్షేమం అందుతుందన్నారు. ప్రధానంగా రైతులకు రైతుబీమా, రైతుబంధు, రుణమాఫీ, 24గంటల నిరంతర విద్యుత్, ఉద్యోగులకు, మహిళలకు, యువకులకు, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం అందుతుందన్నారు. ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలంటే తెలంగాణలో బీఆర్ఎస్ అధికా రంలోకి రావాలన్నారు. రాష్ట్రంలో 500 జనా భా కలిగిన తండాలను 3,146 ప్రత్యేక పంచాయతీలుగా చేసి గిరిజనులకు అనేక ఏండ్లుగా వారు కన్న కలలను నిజం చేసిన దార్శనికుడు కేసీఆర్ అన్నారు. గడిచిన 60 ఏండ్లలో ఏనాడూ గిరిజనుల గురించి పట్టించుకోని కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను వంచించేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కందాళకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ క్రమంలో పలువురు వివిధ పార్టీలకు చెందిన వారికి పార్టీ కండువాలు కప్పిన కందాళ బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ముఖ్యనాయకులు, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.





# సత్తుపల్లిలో సండ్ర ప్రభంజనం..

(మొదటిపేజీ తరువాయి..)

ప్రజలు శ్రేయస్ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చిన నాకు మీ మీ అందరి అభిమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను, సత్తుపల్లి అభివృద్ధి చెందాలంటే మరోమారు అవకాశం ఇచ్చి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అని గెలిపించాలని సత్తుపల్లి అభివృద్ధికి తాను కూడా భాగస్వామి అవుతాను అని సత్తుపల్లి జిల్లాను సాధించి తీరుతామని హామీ ఇచ్చారు, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, సత్తుపల్లి నియోజకవర్గంలో 15 ఏళ్లగా ప్రజా సేవ చేస్తున్న నన్ను మరోమారు మీ బిడ్డగా ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు, సత్తుపల్లిలో కాంగ్రెస్ పార్టీ పొరపాటున గెలిస్తే మండలానికి ఒక ఎమ్మెల్యే గ్రామ గ్రామాన ఒక ఎమ్మెల్యే తయారై ప్రజాసేవ కుంటుపడుతుందని సత్తుపల్లి అభివృద్ధి జరగాలంటే మీకు ప్రజాసేవ చేసే నాయకుడు కావాలా మండలానికి ఒక ఎమ్మెల్యే కావాలా ఒక్కసారి ఆలోచించి, మీ అందరి ఆదరాభిమానాలను పొందిన వ్యక్తిగా 30వ తారీకు జరిగే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు, అనంతరం మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీకి 55 సంవత్సరాలు సేవలందిస్తే టికెట్ ఇవ్వకపోగా అవమానంగా ఇచ్చారని, ఆత్మగౌరవం చంపుకోలేక ముఖ్యమంత్రి కేసీఆర్ ఆహ్వానం మేరకు బీఆర్ఎస్ పార్టీలో చేరానని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య లాంటి మంచి మనిషికి ఎన్నికల్లో ప్రచారం చేయటం నా అదృష్టంగా భావిస్తున్నానని సత్తుపల్లి అభివృద్ధి జరగాలంటే ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గెలిపిస్తే సత్తుపల్లి అభివృద్ధి జరుగుతుందని బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు, అనంతరం సత్తుపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ కోటి ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యకు టిడిపి పార్టీ మద్దతు ప్రకటించారు, టిడిపి గెలుపుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా హైమావతి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,సండ్ర అభిమానులు, బండి పార్థసారథి రెడ్డి అభిమానులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఐదున్నర దశాబ్దాల నమ్మకం..

# ఏరిస్ ఆగ్రో లిమిటెడ్

(మొదటిపేజీ తరువాయి..)

సందర్భంగా ఎన్ బాబూరావు మాట్లాడుతూ.. 54సంవత్సరాలుగా రైతు సేవలో ఏరీస్ కంపెనీ పనిచేస్తోందన్నారు. గత 54సంవత్సరాలుగా రైతు సేవలో, రైతుల మన్ననలు పొంది, రైతులచే నమ్మకం చేకూర్చుకున్న ఏరీస్ ఆగ్రో లిమిటెడ్ కంపెనీ 54 సంవత్సరాలు పూర్తి చేసుకొని 55 వ వసంతంలోకి అడుగు పెట్టిన సందర్భంగా ఖమ్మంలో అన్నం సేవ ఫౌండేషన్ నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అన్నదాన కార్యక్రమం అనంతరం ఏరీస్ కంపెనీ ప్రతినిధులు కంపెనీ ని ఉద్దేశించి విజయానికి మూల సూత్రాల్కెన నమ్మకం, నాణ్యత, విలువలు, విశ్వాసం, ధృడ సంకల్పం మరియు ఐక్యత కాలానికి అనుగుణంగా సంస్థను విజయ తీరాల వైపు ఎదగడానికి మూల స్తంభాలుగా నిలిచాయని పేర్కొన్నారు. ప్రస్తుత పంట యొక్క పరిస్థితుల గురించి తెలుసుకొని రైతులకు సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ బాబు రావు, అన్వర్ పాషా, కోటేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, వెంకన్న, పలువురు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# అంజన్న సాక్షిగా మాటిస్తున్నా..



- ఆరు గ్యారెంటీలు అమలు చేస్తాం..
- ప్రమాణం చేసిన భట్టి విక్రమార్క

**బోనకల్, కెరటం న్యూస్ ప్రతినిధి**

శ్రీ రామబంటు, ఆంజనేయుని సన్నిధిలో ఆయన సాక్షిగా మాటిస్తున్నా.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ముందుగా మేము ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలుచేస్తాం.. ఎట్టి పరిస్థితుల్లోనూ మాట తప్పేది లేదు.. మడమ తిప్పేది లేదు..అంటూ సీఎల్పీ నేత, మధిర కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టివిక్రమార్క మీడియా, పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తల సమక్షంలో ప్రమాణ పత్రంపై సంతకం చేశారు. బోనకల్ మండలంలో ఎన్నికల ప్రచారంలో ఉన్న భట్టి విక్రమార్క ఈ సందర్భంగా చొప్పకట్ల పాలెం ఆంజనేయ స్వామి దేవాలయంలో దేవుని ఎదుట ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ముందుగా ఆయన తెచ్చుకున్న వంద రూపాయల అగ్రిమెంట్ బాండ్‌పై దేవుని సన్నిధిలో సంతకం చేశారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసి రాష్ట్రంలో అందరికీ ప్రభుత్వపథకాలు అమలు చేస్తామని మాటిచ్చారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఆనందంగా జై భట్టి నినాదాలతో కేరింతలు కొట్టారు.


भारतीय गैर न्यायिक
एक सौ रुपये Rs. 100
रु. 100 ONE HUNDRED RUPEES
भारत INDIA
INDIA NON JUDICIAL
తెలంగాణ तेलंगाना TELANGANA

## నిత్యం ప్రజల్లో ఉండేవారిని గెలిపించండి

- సీపీఎం పాలేరు అభ్యర్థి తమ్మినేని వీరభద్రం

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**



నిత్యం ప్రజల్లో ఉండి వారి కష్టసుఖాల్లో భాగస్వాములయ్యే వారిని గెలిపించాలని పాలేరు సిపిఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. మండలంలోని సత్యనారాయణపురం,తాల్లేసు తండా, ముత్తగూడెం, ఆరెకోడు,ఆరెకోడు తండా గ్రామాల్లో సోమవారం విసృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలురోడ్ షోలలో తమ్మినేని మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు బడా కాంట్రాక్టర్లని డబ్బుల సంచులతో ప్రజలను ప్రలోభ పెట్టి ఓట్లు కొంటున్నారని అలాంటి వారికి తగురీతిలో సమాధానం చెప్పాలని ప్రజలను కోరారు.50 ఏళ్లుగా పట్టిన జెండాను విడవకుండా ఒకే పార్టీలో ఉన్న తనను తన చరిత్రను, ఎర్రజెండా చరిత్రను చూసి ఓట్లు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.బీఆర్ఎస్,కాంగ్రెస్ అభ్యర్థులు ఒక గుర్తు పై గెలిచి అధికారం ఎవరి పక్షాన ఉంటే ఆ పార్టీలోకి చేరిన నాయకులని మరలా వారిని గెలిపిస్తే అధికార పార్టీ పక్షాన చేరతారని అందుకే వారిని ఓడించాలని ప్రజలకు సూచించారు.తనను గెలిపిస్తే జీవితాంతం ఎర్రజెండా నీడలోనే ఉంటానని తెలిపారు.ధన రాజకీయం ముందు నిజాయితీ ఓడిపోవద్దని నిజాయితీపరులకే పట్టం కట్టాలని కోరారు.పాలేరు ప్రజలు చైతన్యవంతులని ఆలోచించి ఓటు వేయాలని ప్రజలను కోరారు.తమ్మినేనికి పలు గ్రామాల్లో మహిళలు,కుల సంఘాల నాయకులు పూలమాలలు,హారతులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పాలేరు ఇంచార్జ్ బండి రమేష్,మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్, నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,తోట పెద్ద వెంకటరెడ్డి,పి.మోహన్ రావు,నందిగామ కృష్ణ,తాటి వెంకటేశ్వర్లు, సిలివేరు బాబు,అర్వపల్లి శ్రీను,తోట నరేష్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

## నాగవరప్పాడు బీఆర్ఎస్ పార్టీకి షాక్

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**



సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు మధిర భట్టి విక్రమార్క క్యాంప్ కార్యాలయంలో నాగవరప్పాడు మాజీ సర్పంచ్ చావలి రామరాజు, తోకా రామారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరశెంట్టి కిషోర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు జింకల ఆంజనేయులు, తోకా సుబ్బయ్య,చల్లా వెంకటకృష్ణ , మచ్చు నాగేశ్వరరావు, తోకా వెంకయ్య,చావలి రాజారావు, తోకా కృష్ణ తదితరులు సీఎల్పీ లీడర్ మధిర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టివిక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే ఉదయం కాంగ్రెస్ పార్టీ వారు బిఆర్ యస్ లో చేరటం అవాస్తవం అని ఆపార్టీ వారే కండువాలు కప్పించుకుని దిగజారుతున్నారని చావలి రామరాజు ఆరోపించారు.



### బీజేపీతో పోరాట డ్రామా

# రక్తికట్టిస్తున్న కేసీఆర్

- కేసీఆర్ మాటలను నమ్మని ముస్లిం సమాజం
- కాంగ్రెస్ పార్టీకి 18 మత సంఘాల బాధ్యులు సంఘీబావం
- ఖమ్మంలో విలేకరుల సమావేశంలో నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ ప్రకటన



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

బిజెపి బిఆర్ఎస్ రెండు ఒక్కటేనని ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ నిప్పులు జరిగారు. ఖమ్మం నగరంలో ఈరోజు నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తనకు అత్యంత ఆత్మీయ మిత్రుడని కేసీఆర్ గతంలో చాలా సార్లు చెప్పారని ఆయన గుర్తు చేశారు. అంతేకాక పార్లమెంట్లో అనేక కీలక చట్టాలు సభలు సమావేశాల్లో బిజెపి పార్టీకి మోదీ ప్రభుత్వానికి కెసిఆర్ బహిరంగంగా మద్దతు ప్రకటించిన విషయం మనకందరికీ తెలుసు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కెసిఆర్ కుటుంబానికి ఏటీఎంలో మారిందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా సహా ఇతర కీలక నేతలంతా వ్యాఖ్యానించారు. కానీ ఈ అవినీతిపై ఎక్కడా ఎటువంటి చర్యలు ఇప్పటివరకు తీసుకోలేదు. లిక్కర్ స్కామ్ లో కల్వకుంట్ల కవిత అడ్డంగా దొరికిన ఆమెపై ఎటువంటి చర్యలు ఇప్పటివరకు తీసుకోలేదన్నారు. విలేకర్ల సమావేశంలో ముస్లిం మత సంఘాలైనా జమియితే ఉలేమా ఏ హింద్, జమియతే ఏ ఇస్లామి హింద్, జమియత్ ఏ ఆహేలే హదీస్, జమియిత్ ఏ అహ్లే సున్నతుల్ జమాత్, తబ్లిగి జమాత్, ఎం డబ్ల్యూఎస్ టీ మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ ఆఫ్ తెలంగాణ, తెలంగాణా ముస్లీం ఆర్గనైజేషన్, ముహిబనే ఉర్దూ, భరోసే ఫౌండేషన్, ముస్లీం హక్కుల పోరాట సమితి, ముస్లీం జాయింట్ యాక్షన్ కమిటీ, యస్ ఐ ఓ స్టుడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్, జీఐవో గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్. ఎంపీజే, మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్, ఇదారా ఆధాబ్ ఇస్లామి, ఉర్దూ జర్నలిస్టు ఫోరమ్, ఐయూఆర్సీ, ఇస్లామిక్ యూనివర్సల్ రీసెర్చ్ సెంటర్, వాహీదా బేగం చారిటబుల్ ట్రస్టు మద్దతు ఇస్తున్నట్లు బహిరంగ ప్రకటన చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, కార్పొరేటర్లు రఫీదాబేగు.. జాన్ బి, సుడా డైరెక్టర్ ఎండీ ఖాదర్బాబా, గ్రంథాలయ చైర్మన్ ఆఖీప్, ముస్లీం మైనార్టీ మత సంస్థల బాధ్యులు, అజీమ్, ఆరీఫ్, రషీద్, జావేద్, అబ్దుల్ రెహమాన్, డాక్టర్ ఖీజర్, ఆశీప్, జబ్బార్, ముస్తాఫా, నాగుల్మీరా, ముఖతార్, సేవాదళ్ గౌస్, మైనారిటీ నగర అధ్యక్షులు అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

### 56వ డివిజన్‌లో పువ్వాడతో కలిసి

# కృష్ణ చైతన్య ప్రచారం

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

బిఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక 56 డివిజన్లో బలుసు మురళి కృష్ణ ఆధ్వర్యంలో యువజన ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం జిల్లా యువజన విభాగం అధ్యక్షులు చింత నిప్పు కృష్ణ చైతన్య ఇ సందర్భంగా మాట్లాడుతూ... పువ్వాడ అజయ్ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పైడిపల్లి రోహిణి సత్యనారాయణ, తదితరులు హాజరయ్యారు.









# కాంగ్రెస్‌లోనే మహిళలకు పెద్దపీట

- మీ ఓటు రాష్ట్ర ప్రజల బతుకులు మార్చాలి..
- భట్టి కోసం కాదు..బంగారు భవిష్యత్తు కోసం కాంగ్రెస్‌ను గెలిపించండి..
- మధిరలో భట్టికి మరోసారి మద్దతివ్వండి..
- కాంగ్రెస్ రాగానే మాళలకు అనేక వరాలు
- సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క సతీమణి మల్లు నందిని



మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:

మధిర నియోజకవర్గంలో మీరు వేసే ప్రతీ ఓటు యావత్ తెలంగాణలోని ప్రజల బతుకులు మార్చేలా ఉండాలి.. భట్టి విక్రమార్క కోసం కాదు, మధిర బంగారు భవిష్యత్తుకోసం కాంగ్రెస్‌ను గెలిపించండి.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మహిళలకు అనేక రకాల వరాలు అందుతాయి.. సంక్షేమం అన్ని రంగాల్లో దూసుకెళుతుంది.. అందుకే మహిళలందరూ కాంగ్రెస్‌కు ఓటేయాలి అని సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క సతీమణి మల్లు నందిని పిలుపునిచ్చారు. నాలుగు కోట్ల ప్రజల ఆరవై ఏండ్ల ఆకాంక్ష తెలంగాణ రాష్ట్రమనీ, ఎన్నో సవాళ్లను అధిగమించి సోనియమ్మ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ స్వరాష్ట్ర కలను సాకారం చేసిందని సీఎల్పీ నేత మల్లు భట్టివిక్రమార్క సతీమణి మల్లు నందిని అన్నారు. స్వరాష్ట్రంలో పేదల బతుకులు బాగుపడతాయని ఎన్నెన్నో ఆశలు పడ్డారనీ, ఆ కలలన్నీ కల్లలయ్యాయని ఆమె అన్నారు. సోమవారం మధిర పట్టణంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున మహిళలు తరలి వచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మల్లు నందినివిక్రమార్క ఈ సందర్భంగా మాట్లాడుతూ..

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క విజయం కోసం అందరూ కృషి చేయాలన్నారు. శాంతి థియేటర్ నుండి మెయిన్ రోడ్ వైఎస్సార్ విగ్రహం వరకు ప్రచారం నిర్వహించిన మల్లు నందినివిక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి నినాదాలతో నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు నందిని విక్రమార్కకు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీ సంక్షేమ పథకాలు వివరిస్తూ భట్టివిక్రమార్క ని హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. మన ఓటు ద్వారా రాష్ట్రంలోని అన్ని వర్గాలకు మేలు జరిగేలా కాంగ్రెస్ అభ్యర్ది భట్టి విక్రమార్కను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాల్లు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాయపట్నంలో బీఆర్ఎస్‌కి బిగ్ షాక్

## – 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక



మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి

మల్లు నందినివిక్రమార్క కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సోమవారం సాయంత్రం రాయపట్నం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 30 కుటుంబాలు సీఎల్పీ లీడర్ మధిర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టివిక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నందినివిక్రమార్క వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నందినివిక్రమార్క మాట్లాడుతూ రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో 6 గ్యారంటీ సంక్షేమ పథకాలు అందిస్తామని అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# మధిరలో విజయం భట్టిదే

## ఏపీ మాజీ పీసీసీ అధ్యక్షులు, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి.. శైలజా నాథ్

ముదిగొండ, కెరటం న్యూస్ ప్రతినిధి

తెలంగాణ రాష్టం వ్యాప్తంగా ఈ 30న జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మధిర నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో విజయం సాధించబోయేది సీఎల్పీ నేత భట్టి విక్రమార్కేనని ఏపీ మాజీ పీసీసీ అధ్యక్షులు, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి.. శైలజా నాథ్ అన్నారు. మండల పరిధిలోని కమలాపురం గ్రామంలో సోమవారం భట్టి విజయం కాంక్షిస్తూ ఇలవుల పుల్లారెడ్డి నివాసంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమ్మినేని రమేష్ బాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. సమావేశంలో ముదిగొండ సొసైటీ డైరెక్టర్ మనం ప్రదీప్త బాబు. మాజీ ఎంపీటీసీ వల్లూరి భద్రారెడ్డి నాయకులు వాక వెంకటేశ్వర రెడ్డి, విలవల పుల్లారెడ్డి మట్ట బాబు రామిరెడ్డి,కొమ్మినేని రమేష్ బాబు, ఇలవల వీరారెడ్డి పాల్గొన్నారు.